प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई-400001
Department of Communication, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai-400001 फोन/Phone: 022- 22660502

తేది: 18/12/2023

# ది లఖ్ వడ్ నాగరిక్ సహకారి బ్యాంకు లిమిటెడ్,లఖ్ వడ్, మెహసనా జిల్లా గుజరాత్ పై భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆర్థిక జరిమానా (పెనాల్టీ) విధింపు

పట్టణ సహకార బ్యాంకుల లో తమ డైరెక్టర్లకు ఇవ్వదలచిన రుణాల విషయములోను, డైరెక్టర్లు హామీదారులుగా/ ష్యూరిటీ దారులుగా వున్నప్పుడు పాటించవలసిన నిబంధనలను ఉల్లంఘించి నందులకు,మరియు వారికి వారి బంధువులకు లాభము చేకుర్చే సంస్థలకు/కంపెనీలకు రుణాలు ఇచ్చేటప్పుడు, "తమ డైరెక్టర్లకు ఇవ్వదలచిన రుణాల విషయములోను, డైరెక్టర్లు హామీదారులుగా/ ష్యూరిటీ దారులుగా వున్నప్పుడు పాటించవలసిన నిబంధనలు-వివరణ, "మరియు పట్టణ సహకార బ్యాంకులు తమ డిపాజిట్లను ఇతర బ్యాంకులలో పెట్టేటప్పుడు, భారతీయ రిజర్వ్ బ్యాంకు, "సహకార బ్యాంకులు – డిపాజిట్లు వడ్డీరేట్లు," అనే అంశాల మీద ఇచ్చిన నిబంధనలను ఉల్లంఘించి నందుకున్నాది లఖ్ వడ్ నాగరిక్ సహకారి బ్యాంకు లిమిటెడ్,లఖ్ వడ్, మెహసనా జిల్లా,గుజరాత్ పై భారతీయ రిజర్వ్ బ్యాంకు తమ ఉత్తర్వు తేది 27 నవంబర్, 2023 ద్వారా ఆర్థిక రు.2.00 లక్షలు (అక్షరాల రెండు లక్షల రూపాయలు మాత్రమె) ఆర్థిక జరిమానా (పెనాల్టీ) విధించింది

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47 ఎ(1) (సి) మరియు సెక్షన్ 46(4)(ఐ) మరియు సెక్షన్ 56 ల ద్వారా తమకు సంక్రమించిన అధికారాలకు లోబడి రిజర్వ్ బ్యాంకు ఈ జరిమానా ను విధించడమైనది

చట్టబద్ధముగా పాటించవలసిన ఆదేశాలను పాటించకపోవడము అనే లోపము వలన ఈ చర్య తీసుకోవడము జరిగింది కాని, సదరుబ్యాంకు తమఖాతాదారులతో చేసుకున్న ఒప్పందాలు లేదా లావాదే వీల ప్రామాణికతలకు సంబంధించినది కాదు.

## నేపధ్యము

ఈ బ్యాంకు యొక్క 31-03-2022 తేది నాటి ఆర్థిక పరిస్థితి ప్రామాణికముగా రిజర్వ్ బ్యాంకు వారు చట్ట బద్ధ తనిఖీ నిర్వహించారు .ఆ తనిఖీ నివేదికను,ముప్పు(రిస్క్) అంచనాల నివేదిక మరియు తత్సంబంధిత పత్రములను పరిశీలించిన మీదట బహిర్గతమైన అంశాలు(i) ఈ బ్యాంకు డైరెక్టర్ బంధువు కు ఋణము మంజూరు చేయుట,డైరెక్టర్ల బంధువుల హామీపై మరి కొన్ని రుణాలు మంజూరు చేయుట (ii) అంతర బ్యాంకుల మధ్య ఉండే స్థూల బహిర్గత పరిమితిని,అంతర బ్యాంకుల మధ్య కౌంటర్ పార్టీ బహిర్గత పరిమితిని ఉల్లంఘించుట

తదనుగుణంగా,పైన పొందుపరచిన అవకతవకలు జరిగినందులకు గాను, భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆదేశాలు పాటించనందులకుగాను ఈ బ్యాంకుపై ఎందుకు జరిమానా విధించరాదో వివరణ ఇవ్వ వలసినదిగా బ్యాంకు కు నోటీసు ఇవ్వడమైనది.

ఈ బ్యాంకు సమర్పించిన వివరణ పరిశీలించిన మీదట, వ్యక్తిగత మౌఖిక విచారణ లో వాదన విన్నమీదట,రిజర్వ్ బ్యాంకు వారు సూచించిన చట్టబద్ధమైన ఆదేశాల ఉల్లంఘన జరిగిందని నిర్ధారించుకుని ఈ బ్యాంకు పై ఆర్థిక పరమైన జరిమానాను విధించడమైనది.

**(యోగేష్ దయాళ్)**
చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2023-2024/1502**